RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



సంపుటి -01 సంచిక - 213 మంగళవారం 26 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-


## పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయనున్న స్మగ్లర్ వీరప్పన్ కూతురు



**ఆంధ్ర ప్రగతి/తమిళనాడు మార్చి 25 :** గంధపు చెక్కలు, ఏనుగు దంతాల,స్మగ్లర్ వీరప్పన్ ను ఎన్ కౌంటర్ చేసి చాలా ఏళ్లు గడుస్తున్నా ఆయనను ఎవరూ మర్చిపోలేదు. ఆయన జీవిత చరిత్రపై పలు సినిమాలు కూడా వచ్చాయి.తాజాగా ఆయన కూతురు విద్యారాణి వీరప్పన్ ఎన్నికల బరిలోకి దిగారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ఆమె కృష్ణగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతు న్నారు.ఆమెకు సినీ దర్శకుడు, నామ్ తమిళర్ కట్చి పార్టీ కన్వీనర్ సీమాన్ కృష్ణగిరి టికెట్ కేటాయించారు. విద్యారాణి నాలుగేళ్ల క్రితం బీజేపీలో చేరారు. నాలుగే ళ్లుగా ఆమె పార్టీలో ఉన్నా.. బీజేపీ నాయకత్వం ఆమెకు ఎలాంటి పదవి ఇవ్వలేదు. దీంతో చాలా కాలంగా ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఈ నేపథ్యంలో ఆమె బీజేపీకి రాజీనామా చేసి నామ్ తమిళర్ కట్చి పార్టీలో చేరారు. రానున్న ఎన్నికల్లో నామ్ తమిళర్ కట్చి పార్టీ తమిళనాడులోని 39 లోక్ సభ స్థానాలతో పాటు పుదుచ్చేరి స్థానంలో కూడా పోటీ చేస్తోంది.

# జార్ఖండ్ తుపాకులు ఆంధ్రాకు ఎందుకొచ్చాయి.?ఎలా వచ్చాయి?

- ఎవరిపై గురి పెట్టడానికి వచ్చాయి - తుపాకుల వెనుక ఎవరు ఉన్నారు? - ఎలక్షన్ టైంలో ఎం ప్లాన్ చేస్తున్నారు.?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 25:** గత కొన్ని రోజుల నుంచి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది వైజాగ్. పొలిటికల్‌గా మాంచి కాక మీదున్న విశాఖ భారీ డ్రగ్స్ కంటైనర్ ఛేజింగ్‌తో మరింత వేడెక్కింది. లేటెస్ట్‌గా రెండు గన్నులతో పాటు, మూడు బుల్లెట్లు దొరకడం అదీ ఓ జార్ఖండ్‌కు చెందిన వ్యక్తి వీటిని విశాఖకు తీసుకురావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.వైజాగ్‌లోని శ్రీకృష్ణ ట్రావెల్స్ మేనేజర్ శివనాగరాజు అనే వ్యక్తి నుంచి రెండు తుపాకులు, మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అయితే శివనాగరాజును అరెస్ట్ చేసి ఆరా తీస్తే...షాకింగ్ విషయాలు బయటకొచ్చాయి. ఈ పిస్టల్స్ తనవి కాదనిజార?ండ్‌కు చెందిన వ్యక్తివిగా శివనాగరాజు చెప్పడం చర్చనీయాంశమైంది. కునాల్ శ్రీవాత్సవ అనే వ్యక్తి వైజాగ్ నుంచి బెంగళూరు వెళ్తూ బస్సులో వీటిని మరిచిపోతే తాను తీసుకున్నానని,వైజాగ్ నుంచి బెంగళూరు ఎందుకెళ్లాడన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. ఎలక్షన్ టైమ్ కావడంతో ఈ తుపాకుల కేసుపై ఫుల్ ఫోకస్ పెట్టారు.ఇదిలా ఉంటే మరోకేసులో 7వందల ఈ సిగరెట్లను వైజాగ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 22 లక్షల విలువ చేసే ఈ సిగరెట్లను ముంబై నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఓ ఇద్దరిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. మొత్తంగా ఎన్నికల వేళ వరుస ఘటనలు వైజాగ్ పోలీసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం: చంద్రబాబు



ఆంధ్ర ప్రగతి/కుప్పం మార్చి 25: టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. సోమవారం కుప్పం పర్యటనలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసీపీ హయాంలో చీకటి వ్యాపారాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. 'డబ్బుకు కక్కుర్తి పడి విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. టీడీపీ హయాంలో అక్రమార్కులు రాష్ట్రంలోకి రావడానికే భయపడ్డారు. అలాంటిది ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా.?' అంటూ నిలదీశారు.అవసరమైతే ఆడబిడ్డల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు. దేశంలో ఆడబిడ్డల గురించి మాట్లాడిన తొలి పార్టీ టీడీపీ అని..

వివరాలు 2లో

# బిజెపిలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి



**ఆంధ్ర ప్రగతి/కర్ణాటక మార్చ్ 25:** గాలి జనార్ధన్ రెడ్డి బీజేపీలో చేరారు.బెంగళూరుః లోక్ సభ ఎన్నికలకు ముందు కర్ణాటక రాజకీయాలలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి తన సొంత గూడు బిజెపిలోకి చేరారు. తన పార్టీ కల్యాణ రాజ్య ప్రగతి పక్ష (కేఆర్పీపీ)ని బిజెపిలో విలీనం చేశారు. మాజీ ముఖ్యమత్రి యడియూరప్ప సమక్షంలో తన పార్టీని బిజెపిలో కలిపారు. ఆయనతో పాటు ఆయన భార్య కూడా బిజెపి కండువా కప్పుకున్నారు. గాలి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... తన పార్టీని బీజేపీలో విలీనం చేశానని, బిజెపిలో చేరానని చెప్పారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిని ఒక బిజెపి కార్యకర్తగా తాను పని చేస్తానని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండానే తాను బిజెపిలో చేరానని, తనకు ఎలాంటి పదవులు అవసరం లేదని అన్నారు.

# నంద్యాలలో వైసిపికి భారీ షాక్.. వైయస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గోకుల్ రెడ్డి..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 25:** ఏపీలో అధికార పార్టీ వైఎస్సార్ సీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు.ఈ క్రమంలో నంద్యాల జిల్లాలో వైసీపీకి మరో షాక్ తగిలింది. నంద్యాల జడ్పిటిసి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. అనంతరం సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో గోకుల్ కృష్ణా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోకుల్ కృష్ణారెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు షర్మిల.కాంగ్రెస్‌లో చేరిన అనంతరం నంద్యాల జెడ్‌పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ కోసం ఎంతో కష్టపడినా గుర్తింపు దక్కలేదన్నారు. పార్టీకోసం చేసిన సేవలకు కనీసం మర్యాద కూడా లేదని వాపోయారు. వైసీపీ తనపై వైసీపీ విచక్షణా రహితంగా ప్రవర్తించినందున, పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ లో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతాం, పార్టీని అధికారంలో తెస్తాం అన్నారు.ఆదివారం వైసీపీని వీడిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా ఆదివారం వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పిన షర్మిల ఎమ్మెల్యే ఎలిజాను కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. చింతలపూడి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే తనను కాదని కంభం విజయరాజుకు వైసీపీ అధినేత జగన్ టికెట్ కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన హస్తం గూటికి చేరినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో స్థానిక రాజకీయాలు తట్టుకోలేకపోయా. సిట్టింగ్ ఎమ్మెల్యేగా నాకు తెలియకుండా కార్యక్రమాలు చేశారు. శిలా ఫలకాల మీద నా పేర్లు కూడా తీసేశారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదు. నా పార్టీ అనుకొని పని చేస్తే మోసం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే, రాత్రి ఎంపీ టికెట్ ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే వరప్రసాద్ సైతం మార్చి 24న బీజేపీలో చేరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆయనకు కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. తాజా ఎన్నికల్లోనూ వరప్రసాద్‌కి టికెట్ నిరాకరించడంతో ఆయన బీజేపీలో చేరారు. 2014 ఎన్నికల్లో తిరుపతి లోక్సభ స్థానం నుంచి వైసీపీ తరపున ఎంపీగా గెలిచారు వరప్రసాద్. 2019లో గూడూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వరుసగా రెండుసార్లు ఆయనకు అవకాశం ఇచ్చిన జగన్, మూడోసారి మాత్రం టికెట్ ఇవ్వలేదు. తీవ్ర అసంతృప్తికి గురైన వరప్రసాద్.. పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. నేరుగా ఢిల్లీకి వెళ్లి బీజేపీలో చేరారు. అదేరోజు రాత్రి బీజేపీ ప్రకటించిన ఎంపీ అభ్యర్థుల జాబితాలో వరప్రసాద్ చోటు దక్కించుకున్నారు. గతంలో ఎంపీగా నెగ్గిన తిరుపతి ఎంపీ సీటు ను బీజేపీ అధిష్టానం ఆయనకు కేటాయించింది. దాంతో ఇలా ఢిల్లీకి వెళ్లి, అలా టికెట్ తెచ్చుకోవడం ఏపీలో హాట్ టాపిక్‌గా మారింది.

# 30 నుండి జనసేనాని ఎన్నికల ప్రచారం



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 25:** జనసేన ఎన్నికల ప్రచారంలో సమరశంఖం పూరించడానికి సిద్ధమయింది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను చేపట్టాలని జనసేన కీలక నేతలకు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచించారు.సోమవారం నాడు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో పవన్ సమావేశం అయ్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు జరిగింది. 30వ తేదీ నుంచి పవన్ కళ్యాణ్ ప్రచారం ప్రారంభం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్లు సమాచారం. పిఠాపురం నుంచి పవన్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. పిఠాపురం కేంద్రంగా రాష్ట్రవ్యాప్త పర్యటనలకు ప్రణాళికలు రూపొందించారు. మూడు విడతలుగా ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి విడతలో జనసేన పోటీ చేసే నియోజకవర్గాలకు వెళ్లేలా షెడ్యూల్ ఖరారైంది. తొలి రోజు శక్తిపీఠమైన శ్రీ పురుహూతిక అమ్మవారిని పవన్ కళ్యాణ్ దర్శనం చేసుకోనున్నారు. అక్కడ వారాహి వాహనానికి పూజలు, అనంతరం దత్తపీఠాన్ని దర్శించుకోనున్నారు. మూడు రోజులపాటు పిఠాపురం నియోజకవర్గంలోనే పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. పార్టీ నాయకులతో సమావేశాలు.. ప్రజలను పవన్ కళ్యాణ్ కలవనున్నారు.

## తిరుపతి టికెట్ పై పునరాలోచించాలి.. కంటతడి పెట్టుకున్న సుగుణమ్మ.!



**ఆంధ్ర ప్రగతి/తిరుపతి మార్చి 25:** టిడిపి, జనసేన ,బిజెపి పొత్తులో భాగంగా సీట్లను పంచుకున్నాయి. బిజెపి ఆరు ఎంపీ స్థానాలు, 10 అసెంబ్లీ స్థానాలను తీసుకోగా, జనసేన రెండు ఎంపీ , 21 అసెంబ్లీ స్థానాలను తీసుకుంది.అయితే ఈ టిక్కెట్ల కేటాయింపు విషయంలో కొన్ని నియోజకవర్గాల్లో వివాదాలు ఏర్పడుతున్నాయి. పొత్తులో భాగంగా జనసేన,

వివరాలు 2లో

# ఉజ్జయిని మహాకాళేశ్వరాలయంలో అగ్నిప్రమాదం..

## 12 మందికి తీవ్ర గాయాలు..!




**ఆంధ్ర ప్రగతి/ఇండోర్ మార్చి 25:** దేశంలో ప్రసిద్ది గాంచిన జ్యోతిర్లింగాల్లో ఒకటి మధ్యప్రదేశ్‌లో ఉన్న ఉజ్జయిని మహాకాళేశ్వరాలయం ఒకటి. ఈ గుడిలో సోమవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. హోలీ సందర్భంగా మహాకాళేశ్వరుని ఆలయంలో పెద్ద యెత్తున భక్తులు పాల్గొని హోలీ ఆడుతున్నారు. ఈ సమయంలో దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు పూజారులు. అంతలో భస్మ హారతి ఇస్తుండగా గర్భగుడిలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 13 మందికి కాలిన గాయాలయ్యాయి. గర్భగుడిలో పూజలు నిర్వహించిన పూజారీ సంజీవ్.. దేవునికి హారతి ఇస్తుండగా.. వెనుక నుండి గులాల్ (రంగులు) చల్లడంతో

వివరాలు 3లో

## సజ్జల రామకృష్ణారెడ్డి గీత దాటుతున్నారు..! ఈసీకి అచ్చెన్నాయుడు ఫిర్యాదు





ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తిరుపతి టికెట్ పై పునరాలోచించాలి.. కంటతడి పెట్టుకున్న సుగుణమ్మ.!

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలకు కేటాయించిన స్థానాల విషయంలో టిడిపి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అధినేతలపై ఒత్తిడి చేస్తుండగా, మిగతా రెండు పార్టీల్లో నూ అదే పరిస్థితి కనిపిస్తోంది. తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడంతో, తిరుపతి టిడిపి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జనసేన నుంచి ఆరాని శ్రీనివాసులకు టికెట్ ప్రకటించడంతో టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తీవ్ర అసంతృప్తి చేస్తున్నారు. టిక్కెట్ దక్కకపోవడంపై మీడియా సమావేశాన్ని నిర్వహించి తనకు జరిగిన అన్యాయంపై కన్నీళ్లు పెట్టుకున్నారు.టిడిపి కోసం తాము ఎంతగానో పనిచేశామని , తిరుపతి అసెంబ్లీ స్థానం తనకు దక్కకపోవడం బాధాకరమని ఆమె వ్యాఖ్యానించారు. పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించడంపై పార్టీ పునరాలోచించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కు అనేక ప్రశ్నలు వేశారు. సీటు విషయంలో చంద్రబాబు చేసిన సర్వేలు ఏమయ్యాయి అని ఆమె ప్రశ్నించారు.ఎవరికో మద్దతు పలకమంటే తాను అంగీకరించినా, పార్టీ క్యాడర్ అంగీకరించదు అని ఆమె పేర్కొన్నారు. తిరుపతి టికెట్ పై చంద్రబాబు పవన్ కళ్యాణ్ మరోసారి చర్చించాలని సుగుణమ్మ కోరారు. తిరుపతి అభ్యర్థి పై పునరాలోచిస్తారని నమ్ముతున్నానని ,టిడిపి, జనసేన ప్రధాన నేతలు తిరుపతి అసెంబ్లీ స్థానంపై పునరాలోచన చేయాలని ఆమె సూచించారు. ఉన్న పళంగా పార్టీలో చేరిన వారికి టికెట్ ఇస్తే తాము అంగీకరించినా, జనం అంగీకరించే పరిస్థితి లేదన్నారు. తనకు టికెట్ దక్కకపోయినా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదని ఆమె క్లారిటీ ఇచ్చారు.

# వైసీపీకి భారీ షాక్... నరహరి విశ్వనాథరెడ్డి టీడీపీలో చేరిక



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:** నంద్యాల మాజీ కౌన్సిలర్ వైఎస్ఆర్సిపి నాయకుడు నరహరి విశ్వనాథరెడ్డి మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మరియు టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరినారు. సొంత గూటికి చేరుకున్న నరహరి విశ్వనాథ రెడ్డి. 2019 ఎన్నికల అనంతరం వైసీపీ పార్టీలో చేరిన నరహరి విశ్వనాథరెడ్డి తిరిగి తమ గురువు అయిన మాజీమంత్రి 8 ఫారుక్ కు ఎమ్మెల్యే సీటు చంద్రబాబు కేటాయించడంతో సోమవారం పసుపు కండువా కప్పుకున్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డి గీత దాటుతున్నారు..! ఈసీకి అచ్చెన్నాయుడు ఫిర్యాదు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 25:** ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎన్నికల సంఘానికి టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పదవిలో కొనసాగుతున్న ఆయన రాజకీయ నేతల మాట్లాడుతున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ సలహాదారుగా కాకుండా.. అధికార పార్టీ కార్యకర్తలా ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని సీఈవో ముఖేశ్ కుమార్ మీనాకు లేఖ రాశారు. మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి విపక్షాలపై ఆరోపణలు చేశారని, ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనేనని ఆయన ఆరోపించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు.

# శ్రీశైలం భక్త శోభితం.. కృష్ణమ్మ ఒడిలో పుణ్య స్నానాలు.. !

**ఆంధ్ర ప్రగతి/శ్రీశైలం,మార్చి 25:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున మహా పుణ్య క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతున్నది. పరమ శివుని దర్శనానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాక ఉత్తర దక్షిణాది యాత్రికులు కూడా అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. సోమవారం తెల్లవారు జామున కృష్ణా నదిలో పుణ్య స్నానాలు చేసుకుని కృష్ణమ్మకు పసుపు కుంకుమ సారెలతో దీప దానాలు చేసుకున్నారు.స్వామి అమ్మవార్ల దర్శనం కోసం కంపార్టుమెంట్లలో వేచి ఉన్న యాత్రికులకు ఉచిత క్యూలైన్ ద్వారా నాలుగు గంటల సమయం పట్టగా శీఘ్ర, అతిశీఘ్ర ప్రత్యేక క్యూలైన్ల ద్వారా రెండు గంటల సమయం పట్టిందని ఆలయ అధికారులు తెలిపారు. అలాగే ఆర్జిత సేవాకర్తలకు నిర్ణీత సమయాల్లో అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించినట్లు ఏఈవో హరిదాసు తెలిపారు.ఆర్జిత సేవలకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే టిక్కెట్లను పొందాలని ఏఈవో హరిదాసు చెప్పారు. సాయంత్రం కళారాధన వేదికపై హైదరాబాద్‌కు చెందిన అభినయ కూచిపూడి కళాక్షేత్రం బృందం ఆధ్వర్యంలో సంప్రదాయ గీతాలకు నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

### వాహనదారులు సహకరించాలి .. ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు

శ్రీశైలం మహాక్షేత్రానికి వచ్చే యాత్రికులు సాక్షి గణపతి ఆలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి వేస్తున్నారు. అక్కడి నుంచి ఆలయ దర్శనానికి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొంటున్నాయి. కనుక యాత్రికులు తోటి వాహన దారులకు ఇబ్బందులు కలిగించకుండా సహకరించాలని పోలీస్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు కోరారు.



# చంద్రబాబు పర్యటన విజయవంతం కోసం సునీల్ కుమార్ ప్రత్యేక పూజలు



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం, మార్చి 25:** చంద్రబాబు పర్యటన ఈనెల 29నా విజయవంతం కావాలని మారెమ్మ తల్లికి పూజలు నిర్వహించిన భూపానపాడు గ్రామ టీడీపీ యూత్ లీడర్ కొప్పుల సునీల్ కుమార్ గ్రామ టీడీపీ కార్యకర్తలు.పాణ్యం మండలం, భూపానపాడు గ్రామంలో,మారెమ గ్రామ దేవతకి పూజలు నిర్వహించిన టీడీపీ యూత్ లీడర్ కొప్పుల సునీల్ కుమార్,పూజ కార్యక్రమం లో టీడీపీ కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ నేల 29 రోజు చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన భూపానపాడు టీడీపీ యూత్ లీడర్ కొప్పుల సునీల్ కుమార్,సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు వైసీపీ ప్రభుత్వం పై విసిగి పోయారని అంటే కాకుండా జాబ్ క్యాలెండర్ యువతకి ఉద్యోగ అవకాశాలు లేవని తెలిపారు.2024 ఎలక్షన్ లో టీడీపీ పాలనా వస్తుంది అన్ని యువత కి టీడీపీ హయాంలో ఉద్యోగ నోటిఫికేషన్ చంద్రబాబు బాబు వాలే సాధ్యం అన్ని టీడీపీ అధికారం వచ్చాక మంచి రోజులు వస్తాయి అన్ని తెలిపారు. వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి మా భూపానపాడు గ్రామం నోచుకోలేదని తెలిపారు.

# తిరుమలలో వైభవంగా పున్నమి గరుడ సేవ



**ఆంధ్ర ప్రగతి/తిరుమల,మార్చి 25:** తిరుమల శ్రీవారి ఆలయంలో గరుడ సేవ కనుల పండువలా సాగింది. పౌర్ణమి సందర్భంగా సేవను టీటీడీ నిర్వహించింది. సోమవారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభం కాగా.. సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామివారు గరుడునిపై కొలువుదీరి.. ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాల్లోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేస్తారని పండితులు తెలిపారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటి విశ్వాసమని పేర్కొన్నారు. వాహన సేవలో సుప్రీంకోర్టు రిటైర్డ్ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, తిరుమల చిన జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఊకదంపుడు ఉపన్యాసాలే కానీ.. యువత గురించి ఆలోచించారా..? పవన్‌పై సరోజ ఆగ్రహం



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 25:** కలలు కనండి అంటూ వేదికపై నుంచి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడమే తప్పా యువత గురించి ఆలోచించారా..? అంటూ జనసేన నాయకురాలు, కాకినాడ మాజీ మేయర్ పీ సరోజన పవన్ కల్యాణ్‌తో పాటు రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాదెండ్ల మనోహర్ పార్టీని సర్వనాశనం చేశారన్నారు. గతంలో కేబినెట్ హోదాలో ఉన్న వ్యక్తిగా.. విధానపరమైన అంశాలు, పార్టీ నిర్మాణం తెలిసిన వ్యక్తిగా ఉండి ఇవాళ పార్టీని ఏం చేశారని ప్రశ్నించారు.పోల్ మేనేజ్‌మెంట్ లేదని.. బూత్ మేనేజ్‌మెంట్ లేదని, టీడీపీకి పోల్ మేనేజ్‌మెంట్‌లో 40ఏళ్ల అనుభవం ఉందని అవకాశం ఇద్దాం.. సమానంగా అడుగులేదామనని తాడేపల్లిగూడెం సభలో పవన్ చెప్పారని.. పోల్ మేనేజ్‌మెంట్ లేకపోతే ఇన్‌చార్జ్‌ల తప్పా? అంటూ నిలదీశారు. నాదెండ్ల మనోహర్ నెలకోసారి వచ్చి క్లబ్‌లో ఉంటూ.. రోజంతా మీటింగ్‌లు పెడుతారన్నారు. మూడునాలుగురోజులుంటూ పోల్ మేనేజ్‌మెంట్, బూత్ మేనేజ్‌మెంట్ చేయకుండా ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మీడియా సాక్షిగా జనసేన పార్టీని ప్రశ్నిస్తున్నానని.. ప్రశ్నించాలని తమ నాయకుడు పవన్ కల్యాణే నేర్పారని.. ఆయన స్ఫూర్తితోనే ఇవాళ ధైర్యంగా మాట్లాడగలుగుతున్నానన్నారు. దశాబ్దకాలంగా పార్టీని నడిపిస్తున్నా.. ఇప్పటిదాకా పోల్ మేనేజ్‌మెంట్, బూత్ మేనేజ్‌మెంట్ లేదంటే.. ఇది ఎవరి వైఫల్యం..? దీనికి పవన్, మనోహర్ సమాధానం చెప్పాల్సిందేనన్నారు. పార్టీకి భారీగా సైనికులున్నారని.. పవన్ అంటే పడిచచ్చిపోయేంత యువత ఉన్నారన్నారు.ఆయన కోసం చొక్కాలు చించుకుంటూ.. కాళ్లు చెప్పులు లేకుండా కారు వెంట పరిగెడుతున్నారన్నారు. అయినా ఆయనకు కొంచెం కూడా జాలి కలగడం లేదా? అంటూ ప్రశ్నించారు. వారి భవిష్యత్‌ని సర్వనాశనం చేశారని.. దశాబ్దకాలం అంటే ఓ తరానికి భవిష్యత్ పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాయకుడు సీఎం అవుతాడని.. సీఎం అవుతాడని ఓ తరాన్ని ఆయన వెంట తిప్పించుకున్నారని.. మా సీఎం అవ్వాలని కలలుగనే యువత ఏమైపోవాలని ఆమె నిలదీశారు.

# రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న వైసిపి ప్రభుత్వం





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:**నంద్యాల పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మరియు టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను సర్వం నాశనం చేసిన సీఎం ఎవరైనా ఉన్నారంటే అది జగనే అని ఈ రాక్షస పాలనలో ప్రజలంతా విసుగు చెందారని ఇసుక మాఫియా , లిక్కర్ మాఫియా ఎన్నో మాఫియాలు , ఎన్నో దందాలు ఈ వైఎస్ఆర్సిపి నాయకులు చేస్తున్నారని త్వరలోనే వీళ్లకు బుద్ధి చెప్పే రోజులు వస్తున్నాయని 45 రోజుల్లో వీళ్ళని ఇంటికి సాగనంపాలని తెలియజేశారు . ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు నాయుడు ని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

వారికి ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. 'తల్లిదండ్రులు ఆస్తి ఇవ్వకపోతే పోరాడి మరీ కోర్టుకు వెళ్లి తెచ్చుకునే హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో చైతన్యం తీసుకొచ్చాం. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలని ఆలోచన చేసిందే టీడీపీ. 2 కోట్ల మంది మహిళలకు హామీ ఇస్తున్నా. మహిళల ఆదాయం రెట్టింపు చేస్తాం. జగన్ లా రూ.10 ఇచ్చి రూ.100 లాగడం కాదు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతాం. అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అకౌంట్ లో వేస్తాం' అని హామీ ఇచ్చారు.మహిళలు ఆర్థికంగా పైకి రావాలంటే ఇంటికి 2 ఆవులు ఇవ్వాలనుకున్నామని.. అప్పుడు దీనిపై అవహేళన చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. కుప్పంలో వెయ్యి లీటర్లతో ప్రారంభమైన పాల సేకరణ.. ఇప్పుడు 4 లక్షల లీటర్లకు చేరుకుంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ఇంటింటికీ మరుగుదొడ్లు కట్టించామని అన్నారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముతూ ఆడబిడ్డల మంగళసూత్రాలను వైసీపీ ప్రభుత్వం తెంచేస్తోందని విమర్శించారు. జగన్ పాలనలో రూ.60 మద్యం ధర రూ.200 అయ్యిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని అన్నారు. కుప్పంలో రాళ్లు, మట్టిని కూడా అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది కౌరవ సభ అని.. దానిని గౌరవ సభ చేశాకే మళ్లీ అక్కడ అడుగు పెడతామని అన్నారు. కుప్పంలో లక్ష మెజార్టీ సాధించేందుకు టీడీపీ కార్యకర్తలు కృషి చేయాలని.. అందరిదీ అదే లక్ష్యం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీకీ ఓటు వేయాలని అడిగిన వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని ధ్వజమెత్తారు. 75 శాతం ఓట్లు పడేలా కృషి చేయాలని సూచించారు.చంద్రబాబు రెండు రోజుల పాటు కుప్పంలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం కుప్పం చేరుకున్న ఆయనకు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం, పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం అందించారు. మరోవైపు, పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయన వాహనాన్ని పార్టీ శ్రేణులు చుట్టుముట్టాయి. పరిసరాల్లో అంతగా పోలీసులు లేకపోవడంతో మహిళలతో ముఖాముఖిలో పాల్గొనేందుకు చంద్రబాబు వాహనం దిగి వెళ్లగా ఇబ్బంది పడ్డారు. పరిసరాల్లో అంతగా పోలీసులు లేరని.. అతి సాధారణ భద్రత కల్పించడంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందులో బైరెడ్డి శబరి, ఎన్ఎండి ఫిరోజ్







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:** నంద్యాల పట్టణం బంగారు రంగుల సర్కిల్ నందు గల హజ్రత్ జమల్ బాషా దర్గా ముతవల్లి, దర్గా కమిటీ సభ్యులు మరియు , నంద్యాల టీడీపి పట్టణ అధ్యక్షులు మానియార్ ఖలీల్ అహ్మద్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 13 సంవత్సరాల నుంచి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి నేను హాజరు కావడం సంతోషంగా ఉందని బైరెడ్డి శబరి తెలియజేశారు. అలాగే అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానన్నారు.టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంఘమిత్ర విద్యార్థులకు సేవా కార్యక్రమం



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమ వారం స్థానిక సంఘమిత్ర ఆవాస గృహం 56 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యుడు శేగు నంద కిషోర్ సౌజన్యంతో నిత్యావసర కాస్మెటిక్ కిట్లు, పరీక్షల వ్రాత కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి సోమేసుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, ఆంజనేయులు గుప్తా, కుంచ మహేశ్వరరెడ్డి, సంఘమిత్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, సముద్రాల నాగరాజు, రమణయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహాకాళేశ్వరాలయంలో అగ్నిప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.గులాల్ గుడిలో ఉన్న దీపం మీద పడటంతో అందులో ఉన్న రసాయనాలు అంటుకుని మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అగ్ని కీలకలు చెలరేగగానే.. హాహాకారాలు చేసుకుంటూ భక్తులు బయటకు వచ్చారు. కాగా, గర్భగుడిలో చిక్కుకుపోయారు పూజారులు. మంటలు గుడిలో వ్యాపించడంతో పలువురు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్ని మాపక దళానికి సమాచారం వెళ్లింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ కుమార్ యాదవ్ కుమారుడు వైభవ్, కూతురు కూడా ఆలయంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. వీరు తృటిలో పెను ప్రమాదం నుండి తప్పించుకున్నారు.హెూలీ సందర్భంగా వేలాది మంది భక్తులు రంగులు జల్లుకుంటూ రంగుల హేళీ జరుపుకుంటుండగా ఒక్కసారిగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో గర్భగుడిలో పూజలు చేస్తున్నఅర్చకుడు భస్మార్తి సంజయ్ గురు, వికాస్ పూజారి, మనోజ్ పూజారి, అన్ష్ పురోహిత్, చింతమన్ గెహ్లాట్, ఆనంద్ కమల్ జోషి సహా 13 మందికి కాలిన గాయాలయ్యాయి. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన వారందరినీ ఆసుపత్రిలో చేర్పించినట్లు కలెక్టర్ నీరజ్ సింగ్ వెల్లడించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కమిటీ మూడు రోజుల్లో విచారణ జరిపి నివేదిక అందించనుంది.

# రియల్ లైఫ్ హీరో జగనన్న వైపు యువత అడుగులు: ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:** రీల్ లైఫ్‌లో ఎంతోమంది హీరోలను చూశాము, అయితే రియల్ లైఫ్ హీరో జగనన్నను, ధైర్యాన్ని, సమయస్ఫూర్తిని నాయకత్వాన్ని చూసిన యువత ఆకర్షింపబడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి రావడం, రియల్ లైఫ్ హీరో జగనన్నతోనే మేమంతా అంటూ కదలి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వీసీ కాలనీ 34వార్డు నుండి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ..రియల్ లైఫ్ హీరోగా జగనన్న నిరూపించుకున్నారని, ఆయనలో ఉన్న ధైర్యాన్ని చూసిన యువత ఆకర్షింపబడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి రావడం అభినందనీయం అన్నారు. సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబు నాయుడు లాంటి సీనియర్ నాయకులను సైతం ఒక్కడే ధైర్యంగా ఎదుర్కొని రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకువచ్చిన రియల్ హీరో జగనన్న అన్నారు. జగనన్నను ఢీ కొట్టడానికి సినీ హీరోలు, వివిధ పార్టీలు పొత్తులతో కలిసికట్టుగా వస్తున్న సింగల్ గా దమ్మున్న నాయకుడిగా ధైర్యంగా ఒక్కడే అందరినీ ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. జగనన్న ప్రజలను, దేవున్ని నమ్ముకున్నాడని, మంచి చేసిన నాయకుడిగా నేడు మీ ముందుకు వస్తున్నాడని ఓట్లు వేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. నంద్యాలలో కరోనా కాలంలో యువత



ఇబ్బందులలో ఉన్న వారిని ఆదుకొని సహాయ సహకారాలు అందించారని, అయితే టిడిపి వారు ఎవరైనా నాడు బయటికి వచ్చి సహాయాన్ని అందించారా అని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్ష టీడీపీ వారికి కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలు కనపడరని, కేవలం ఎన్నికల సందర్భంలో ఓట్లు అడగడానికి వస్తూ ఒక అవకాశం ఇవ్వాలని కోరడం ఎంతవరకు సమంజసమన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 5 సంవత్సరాలలో 2 సంవత్సరాలు కరోనా కష్టాలతో కాలంలో వృథా అయిందని, కాగా కేవలం 3 సంవత్సరాలలో రాష్ట్రంలో అలాగే నంద్యాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. నంద్యాలలో ప్రతిపక్ష అభ్యర్థి 15 సంవత్సరాలు అనేక పదవులను, మంత్రి పదవులను నిర్వహించారని, అయితే వారి కాలంలో నంద్యాలలో గుర్తుండిపోయే అభివృద్ధి కార్యక్రమాలు ఏమి చేశారో చెప్పాలన్నారు. శిల్ప కుటుంబం శిల్ప మోహన్ రెడ్డి తాను అధికారంలో ఉన్న కాలంలో నంద్యాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మెడికల్ కళాశాల ఐటిఐ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, మున్సిపల్ టౌన్ హాల్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసి నంద్యాల ప్రజల గుండెల్లో గుర్తుండిపోయేలా చేపట్టామన్నారు. అలాగే నేడు వీసీ కాలనీ నుండి వచ్చిన యువతకు ఆ ప్రాంతం గతంలో పరిస్థితి ఎలా ఉండేదో... నేడు ఎలా అభివృద్ధి జరిగిందో ఎవరి హయాంలో చేశారో గుర్తు చేశారు. 73 సంవత్సరాల చంద్రబాబు నాయుడు కావాలో యువకుడైన ధైర్యశాలి జగనన్న కావాలో యువత ఆలోచించుకోవాలని కోరారు. నేటి నుండి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన యువత శిల్పా కుటుంబం సభ్యులని, తన మీ ఇల్లుగా ఎల్లప్పుడూ అందరికీ స్వాగతం పలుకుతుందదని, మీ సమస్యలను కష్టాలను పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నన్నారు. కేవలం 50 రోజుల కొద్ది కాలంలో యువత పార్టీ విజయానికి కృషి చేయాలని, రానున్న 5సంవత్సరాలు మీ అందరికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేరిన వారిలో అల్లా బకాష్, ఫయాజ్, ఇమ్రాన్, షేక్షా, టోని, సుభాన్, రఫీ, బాష, మాబాబువలి, సూరి, మన్సూర్, హుస్సేన్, రఫీ, అక్బర్, తేజ, అబ్దుల్, మున్నా, బంటి,సమీర్, షేక్షా, చిన్న, దాదా, ఇర్ఫాన్, బుజ్జి, హుస్సేన్ బాష, ఖాజా, అబ్దుల్ తదితర యువకులు పాల్గొన్నారు.

# నంద్యాల పార్లమెంట్‌లో ఉన్న సెగ్మెంట్లన్నీ టీడీపీ క్లీన్ స్వీప్ చేయబోతుంది

**- 50 రోజుల్లో వైసీపీని ఇంటికి సాగనంపుతున్నాం**

**- రాష్ట్ర అభివృద్ధి ఒక చంద్రబాబు తోనే సాధ్యం**

**- నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25 :**తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎంపీ టికెట్ బైరెడ్డి శబరికి కేటాయించిన తర్వాత మొదటిసారిగా నంద్యాలకు విచ్చేసిన నంద్యాల తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి కి నంద్యాల తెలుగుదేశం పార్టీ తరఫున ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పార్లమెంటు స్థాయిలో ఉన్న 7 ఎమ్మెల్యే సీట్లు 1 ఎంపీ సీటు క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, వైకాపా వాళ్లు కేవలం ధన బలంతోనే ముందుకెళ్తున్నారని ముఖ్యమంత్రి పర్యటనకు డబ్బులను విచ్చలవిడిగా వెదజల్లి జనాలను తరలిస్తున్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని ఏం మొహం పెట్టుకొని రాయలసీమకు వస్తున్నారని ప్రశ్నించారు ... ? రాయలసీమకు ఏమైనా ప్రాజెక్టు తీసుకుని వచ్చారా రాయలసీమకు నిధులు కేటాయించారు అని ప్రశ్నించారు ..?? అలగనూరు రిజర్వాయర్ పలకొట్టడంతో తాగడానికి కూడా నీరు ఇబ్బంది అయిందన్నారు ప్రజలు నీళ్ల గురించి ఇబ్బంది పడుతుంటే ఏ రోజైనా ముఖ్యమంత్రి నీటి గురించి మాట్లాడారా రైతుల గురించి మాట్లాడి వాళ్ళ క్షేమాలు



తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విదజల్లుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు దీనికి బాధ్యత సిఎం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ నాకు తెలుగుదేశం పార్టీ ఎంపీ టికెట్ కన్ఫర్మ్ అయిన తర్వాత మొదటిసారిగా నంద్యాలకు వచ్చి ప్రెస్ మీట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో జగన్ పాదయాత్ర చేస్తూ ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అన్నిటిని విస్మరించారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతున్నారని అసలు ఇరిగేషన్ అంటే వీళ్లకు లెక్క లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు తెలుగుదేశం పార్టీలో ఇచ్చిందే తప్ప వైసిపి ఇచ్చింది



ఏమీ లేదు అన్నారు అలాగే రాష్ట్రంలో పరిశ్రమలు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏర్పాట అయ్యే తప్ప వైసిపి హయాంలో ఉన్న పరిశ్రమలు తరిమికొట్టారన్నారు. నంద్యాలలో పదివేల టిట్కో ఇల్లు తెలుగుదేశం పార్టీ హాయంలో నిర్మిస్తే వాటిని 5 సంవత్సరాలు అవుతున్న కూడా ప్రజలకు ఇవ్వలేకపోతున్నారన్నారు. జిల్లాలో ఎవరన్నా బాగుపడ్డారంటే అది వైసీపీ ఎమ్మెల్యేలు వైసిపి నాయకులే అని వాపోయారు. కాబట్టి ప్రజలు వీటినన్నిటిని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకుని నంద్యాల పార్లమెంట్ స్థాయిలో ఉన్న 7 ఎమ్మెల్యే సీట్లు 1 ఎంపీ సీటు క్లీన్ స్వీప్ చేయబోతున్నామని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది

**- నంద్యాలలో ఘనంగా జరిగిన గిరిజన సమైక్య సమ్మేళనం**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:** నంద్యాల పట్టణంలోని దబ్బరాల మసీదు దగ్గర ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరి ఓంకార్ ఏర్పాటుచేసిన గిరిజన సమైక్య సమ్మేళనం లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి, జనసేన నంద్యాల సమన్వయకర్త విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి అందరు కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మరియు అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమాన్ని చూడడానికి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడానికి సంసిద్ధంగా




ఉంది అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తుంది. ల్యాండ్,స్యాండ్, వైన్, మైన్స్ ,డ్రగ్స్, ఎర్ర చందనం,ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం మాఫియాలు చెలరేగి పోతున్నాయి. ఇంకోవైపు రాష్ట్రంలో మద్యం,జూదం, డ్రగ్స్, గంజాయి, మరోవైపు బూతుల ఆంధ్ర ప్రదేశ్ గా మారిపోయింది వారికి చట్టసభలు అంటే గౌరవం లేదన్నారు.వైకాపా నాయకులు భూధాహనికి, రెవిన్యూ అధికారుల చేతి వాటానికి నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను భూములు అన్నిటిని కూడా,




కబ్జాకు గురవుతున్నాయని ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన అధికారులను ఎవరిని కూడా వదిలిపెట్టమని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులకు నిధులు కేటాయించి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.చింతల సుబ్బరాయుడు, తెలుగుదేశం , జనసేన , బిజెపి నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బలగాల అధికారులు వారి సిబ్బందితో హెూలీ పండుగ

**- వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 25:** హెూలీ పండుగ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలు ఏర్పాటు చేసిన హెూలీ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి పాల్గొని కేంద్ర బలగాల అధికారులు వారి సిబ్బందితో కలిసి హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేంద్ర బలగాల అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు ఉండుటకు ఏర్పాటుచేసిన వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హెూలీ పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ తో పాటు కేంద్ర బలగాల కమాండెంట్ బాన్ లాల్ శ్యామ్, డిప్యూటీ కమాండెంట్ నీరజ్



కుమార్, అసిస్టెంట్ కమాండర్ అజయ్ కుమార్, నంద్యాల టౌన్ డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి సిఐ నరసింహులు,చలపతి, రాజారెడ్డి ,దస్తగిరి బాబు గారు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# బేతంచెర్ల మండలం వ్యాప్తంగా నాటు సారా, అక్రమ మద్యం సరఫరా పై విస్తృత దాడులు

**- ఇన్స్పెక్టర్ జీ.ప్రియతం రెడ్డి**



**ఆంధ్రప్రగతి/బేతంచెర్ల మార్చి 25:** వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బేతంచెర్ల మండలంలోని గ్రామాలలో నాటుసారా తయారి, సరఫరా, అక్రమ మద్యం అమ్మకాల నిర్మూలనే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు బేతంచెర్ల పోలిస్ స్టేషన్ సిఐ జి.ప్రియతమ్ రెడ్డి, ఎస్సై శివ శంకర్ నాయక్ వారి సిబ్బంది తో పాటు మండలం లోని పలుగ్రామాలలో దాడులు నిర్వహించడమైనది. ఈ దాడులలో సంకలపురం గ్రామానికి చెందిన నల్ల బోతుల వెంకటరాముడు కు చెందిన 50 లీటర్ల నాటు సార, గూటుపల్లె గ్రామానికి చెందిన తవిసికొండ లక్ష్మీదేవి కి చెందిన 50 లీటర్ల నాటు సారా, బుగ్గానిపల్లె తాండ గ్రామానికి చెందిన దేశావత్ నంద నాయక్ కి చెందిన 50 లీటర్ల నాటు సారా, ముద్దవరం గ్రామానికి చెందిన మద్దయ్యకు సంబంధించి 10 క్వార్టర్ బాటిల్ లను మొత్తం 160 లీటర్ల నాటు సారా మరియు 10 క్వార్టర్ బాటిల్ లను స్వాదీనపరుచుకొని 150 లీటర్ల బెల్లం ఊట మరియు ఒక సారా బట్టిని ద్వంసం చేయడమైనది. ఈ దాడులలో సిబ్బంది చంద్ర శేఖరప్ప, తిరుపాల్ నాయక్, బాల హుస్సేన్, గురుబాబు, రాజునాయక్, తిరుమలయ్య, శ్రీనువాసులు, సత్యమయ్య, రమేష్ లు పాల్గోనడమైనది.

# అంతరాష్ట్ర మోటార్ సైకిల్‌ల దొంగ అరెస్ట్

**- మోటార్ సైకిల్ చోరీ ని చేదించిన వెల్దుర్తి పోలీసులు - స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా ను అభినందించిన జిల్లా ఎస్పీ - ఒకరు అరెస్ట్ ఇద్దరు పరారీ -1 6 మోటర్ సైకిల్‌లు స్వాదీనం - వీటి విలువ ?6,40,000/**





**ఆంధ్ర ప్రగతి/వెల్దుర్తి మార్చి 25:** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పి శ్రీ శ్రీనివాసరెడ్డి సూచనలతో వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్ఐ ఎం చంద్రశేఖర్ రెడ్డి గారు వారి సిబ్బంది తో కలిసి కర్నూల్ స్పెషల్ బ్రాంచ్ అధికారుల సమాచారం మేరకు క్రిష్ణగిరి మండలం ఎరుకల చెరువు గ్రామంలో ఒక షెడ్డులో దాచిన దొంగలించబడిన మోటార్ సైకిల్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగభూషణ్ %ం/శీ% బాలరాజు (వయస్సు23) అంతరాష్ట్ర మోటార్ సైకిల్ ల దొంగ ను అరెస్టు చేసి విచారించగా అనంతపురం టౌన్ నందు మరియు నంద్యాల జిల్లా నందివర్గం మరియు నందికొట్కూరులో వెల్దుర్తి లో మరియు ఇతర జిల్లాల నుండి 16 మోటార్ సైకిల్ లను దొంగలించి ఇక్కడ దాచిపెట్టినట్లు వీటిని అమ్మడానికి కృష్ణగిరి మండలం ఎరుకలచెరువు గ్రామానికి చెందిన కురువ అశోక్ మరియు నంద్యాల జిల్లా డోన్ రూరల్ పరిధిలో ఉన్న రేకులకుంట గ్రామానికి చెందిన బెస్త వెంకటేష్ లతో కలిసి పథకం ప్రకారము ఈ మోటార్ సైకిళ్ళు అమ్మడానికి పెట్టుకున్నట్లు తెలుపగా వాటిని స్వాధీనం చేసుకుని పంచనామా రాసి డోన్ సబ్జైల్ కు రిమాండ్ నిమిత్తం పంపారు.. కేసు నమోదు చేసి ఈ వాహనాలు యజమానులు ఎవరు అన్న కోణంలో ఆర్టీవో కి లేఖ వ్రాసి ఆ సమాచారంతో వారి మోటార్ సైకిల్ లను కోర్టు ద్వారా ఇస్తామని తెలిపారు. క్రిష్ణగిరి మండలం ఎరుకల చెరువు గ్రామానికి చెందిన కురువ అశోకు మరియు డోన్ తాలూకా రేకులకుంట గ్రామవాసి బెస్త వెంకటేశు పరారీలో ఉన్నట్లు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.. త్వరలోనే వారిని అరెస్టు చేసి రిమాండ్కు పంపుతామని పూర్తిగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ దొంగలించబడిన మోటార్ సైకిల్ సమాచారాన్ని ఇచ్చిన వెల్దుర్తి సర్కిల్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా హుస్సేన్ ( హెచ్ సి:888) గారికి వెల్దుర్తి సీఐ సురేష్ కుమార్ రెడ్డి చేతుల మీద నగదు రివార్డును అందజేశారు.. గత నెల 2 వ తేదీ అమ్మకతాడు టోల్గేట్ వద్ద ఓ ప్రైవేటు బస్సులో తరలిస్తున్న సుమారు నాలుగున్నర కోటి విలువ చేసే నగదు %ని%బంగారు%ని% వెండి పట్టుకున్న కేసులో కూడా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కాజా కీలకపాత్ర వహించారు.

# ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను, నంద్యాల ఎంపీగా శబరిని గెలిపించాలి



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చ్ 25:** నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.నంద్యాల పట్టణంలోని డబ్బురాల మసీదు దగ్గర ఉన్న స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు జరిగిన మీటింగ్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు, బిజెపి నాయకులు నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరిని మరియు ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి అందరు కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మరియు అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమాన్ని చూడడానికి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడానికి సంసిద్ధంగా ఉంది అన్నారు. అదేవిధంగారాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తుంది.ల్యాండ్,స్యాండ్, వైన్, మైన్స్ ,డ్రగ్స్, ఎర్ర చందనం,ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం మాఫియాలు చెలరేగి పోతున్నాయి. ఇంకోవైపురాష్ట్రంలో మద్యం,జూదం, డ్రగ్స్, గంజాయి, మరోవైపు బూతుల ఆంధ్ర ప్రదేశ్ గా మారిపోయింది వారికి చట్టసభలు అంటే గౌరవం లేదు.వైకాపా నాయకులు భూధాహనికి,రెవిన్యూ అధికారుల చేతి వాటానికి నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను భూములు అన్నిటిని కూడా,కబ్జాకు గురవుతున్నాయి. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన అధికారులను ఎవరిని కూడా వదిలిపెట్టమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ , బిజెపి నాయకులు, కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు , మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జననేత జగన్నవైపే యువత పరుగులు: ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చ్ 25:** వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జనేత జగన్నవైపే యువత పరుగులు పెడుతున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహన్రెడ్డిపై నమ్మకంతో యువత వైఎస్సార్సీపీలోకి రావడం ఎంతో శుభదాయకం అన్నారు. సోమవారం వైఎస్సార్సీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి, జాకీర్ హుసేన్, దేవనగర్ బాష, వైఎస్సార్సిపీ, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, రఫీ, హెూటల్ బాబన్న ఆద్వర్యంలో వీసీ కాలనీ, మూలసాగరం ప్రాంతాల నుండి యువత వైఎస్సార్సీపీలో చేరడం జరిగింది. వీరందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. వైఎస్సార్సీపీ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..... వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువత జగనన్న నాయకత్వంలో పనిచేయడానికి ఉత్సాహంగా పరుగులు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. మరోసారి జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలని, మరెన్నో సంక్షామాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అందుకు యువత శక్తివంచన లేకుండా కృషిచేయాలని, రాష్ట్రంలో జగన్నను సీఎంగా న ం ద ్యా ల ల ో శిల్పారవిచంద్రకిషోర్రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న 5 సంవత్సరాలు మీ అందరి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడానికి అవకాశం కల్పి ంచాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నూరాన్, ఇంతియాజ్, ఇమ్రాన్, పాయింటింగ్, జాకీర్, నూర్, ఇర్ఫాన్, అబ్దుల్ రహిమా న్, ఖాజా, విజయ్, షమీన్, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ధనాపురంలో తితిదే ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు



**ఆంధ్ర ప్రగతి/ఆదోని మార్చి 25:** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం, ధనాపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు మంగళవారం సాయంత్రం నుండి మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై గీతా ప్రచారకులు మద్దయ్య స్వామిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే ప్రతి రోజూ భజనలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, మాజీ సర్పంచ్ శెట్టి వీరన్న గౌడ్, యం. మల్లికార్జున, కె.శివప్ప, భీమలింగన్న గౌడ్, వీరయ్య, కె.సిద్ధప్ప, విరూపాక్ష గౌడు, శేషన్న, సోమనాథ గౌడ్, శ్రీవారి సేవకులు ఆర్ సోమిరెడ్డి, కె సురేష్ బాబు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఎన్. భీమలింగారెడ్డి, పులికొండప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి వలసల జోరు... వైసిపి బేజారు.



**ఆంధ్ర ప్రగతి/శ్రీశైలం మార్చి 25:** శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. సోమవారం వెలుగోడు మండలం మోత్కూరు గ్రామ సర్పంచ్ ముడిమేల చిన్నక్క, శ్రీశైలం నియోజకవర్గం వైసిపి బూత్ కమిటీ ప్రతినిధి మరియు వెలుగోడు మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు ముడిమేల సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వైసిపి శ్రేణులు అధికార పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి గారు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## వైసీపీనీ వీడి 80 కుటుంబాలు టీడీపీలో చేరిక...

**ఆంధ్ర ప్రగతి/కల్లూరు మార్చి 25:** కల్లూరు అర్బన్ 32 వ వార్డ్ గంగవతి నగర్,(ముజఫర్ నగర్) కి చెందిన వైసీపీ ముఖ్య నాయకులు తో పాటు 80 కుటుంబాలు,చాపల రమేష్, ప్రకాశ్,మా బాషా,చాంద్ బాషా,మదు ఆధ్వర్యం లో టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి శ్రీ గౌరు వెంకటరెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరినీ గౌరు వెంకట రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి,ఆహ్వానించి స్వాగతం పలికారు.చేరిన వారు నవీన్ కుమార్,చంద్ర శేకర్,వెంకటేష్,చంద్ బాషా,మురళి, రాము, కుమార్, రాకేష్, మధు,ఈశ్వర్,చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.

